సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 05, సెప్టెంబర్ 2024 పేజీలు - 8

# నల్గొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా గూడ వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ



**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా గూడ వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలను చేపట్టారు. గతంలో వీరు 2021 నుండి ఫిబ్రవరి 2024 వరకు సూర్యాపేట జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా పనిచేశారు. 2024 ఫిబ్రవరి నుండి ఆగస్టు వరకు యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా పనిచేస్తూ నల్గొండ జిల్లాకు బదిలీపై వచ్చి బుధవారం సిపిఓగా పూర్తి అదనపు బాధ్యతలను చేపట్టారు.

# మట్టి గణనాథులను పూజించాలి

## రంగులతో చేసిన విగ్రహాలు పర్యావరణానికి ముప్పు

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ మేజర్ న్యూస్ః పర్యావరణ పరిరక్షణలో భాగంగా గణపతి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేస్తే పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ్మా, కమీషనర్ భాస్కర్‌రెడ్డి, డిఎస్పీ గిరిబాబు, ఆర్డీవో శ్రీరాములు, తహసిల్దార్ సంతోష్ కిరణ్, కౌన్సిలర్లు సైదులు, కొంద్ర మల్లీశ్వరి, శ్రీశైలం యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, సతీష్ రెడ్డి, ప్రదీప్, గాజుల మురళి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అందరు రేపటి నుండి ఇంటింటి సర్వేలో పాల్గొనాలి

## వైద్య సిబ్బంది గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు చేపట్టాలి

## వరదతో నిరాశ్రయులైన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

కోదాడ, మేజర్‌న్యూస్ : వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి నష్ట పరిహారం అందిస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవార కోదాడ మండలం తొగర్రాయి గ్రామం లో వరద వల్ల తెగిపోయిన రోడ్డు, బ్రిడ్జి, వరద ప్రభావం చూపిన ప్రతి బజారు లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రెండు గంటల పాటు పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.ముందుగా తెగిపోయిన బ్రిడ్జి ని పరిశీలించి నేటి ఉదయం కల్లా తాత్కాలింగా మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని పంచాయతీ రాజ్ ఇంజనీర్ అధికారులను ఆదేశించారు.పూర్తిగాగాని, పార్సికంగా గాని దెబ్బ తిన్న ఇండ్లను, వరద నీరు ఇంటిలోకి వచ్చిన సామాగ్రి కొట్టుకోనిపోయిన ఇండ్లను, నీట మునిగిన పంటలు, చనిపోయిన పశువులు, మేకలు,గొర్రెలను లెక్కించుటకు నేడు ఉదయం 9 గంటల నుండి హౌజ్ టూ హౌజ్ సర్వే చేయాలని తెలిపారు. నివేదిక అందించగానే ప్రతి ఒక్కరికి నష్ట పరిహారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ఇలాంటి విపత్కర పరిస్థితుల నుండి తెరుకోటానికి అధికారులకు గ్రామ ప్రజలు, యువత సహకారం అందించాలని కలెక్టర్ అన్నారు.వరద వచ్చిన అర్ధరాత్రి రోజు నుండి తొగర్రాయి గ్రామం గురించి ప్రత్యేకంగా అధికారులను అడిగి తెలుసుకుంటునానని కలెక్టర్



అన్నారు.వరద ప్రభావం తో కూలిన మిర్యాల బాబు, రామిశెట్టి శ్రీను, నామాల సాయిలు ఇండ్లను అలాగే వరద ప్రభావంకి గురైన దేవాలయ ఆవరణంను కలెక్టర్ పరిశీలించారు.అధికారులు అందరు సమన్వయం చేసుకుంటూ గతంలో గ్రామం ఎలా ఉండేదో అలా చేయాలని మళ్ళీ త్వరలో వస్తానని అధికారులను ఆదేశించారు.గ్రామం లో పంచాయతీ సిబ్బంది 25 మందితో కలిసి ప్రతి బజార్లో,

మిగతా 2లో

# గంజాయిని కూకటివేళ్లతో పెకిలించాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- మునుగోడును ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- వివిధ శాఖలపై సుదీర్ఘంగా అధికారులతో సమీక్ష సమావేశం



మునుగోడు, మేజర్‌న్యూస్ : గంజాయి మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలించాలి అని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు.బుదవారం తన వ్యక్తి గత క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి పై రాపిడ్‌గా టెస్టులు నిర్వహించాలని కోరారు. గంజాయి అమ్మినా తీసుకున్న కేసులు పెట్టి జైళ్ళకు పంపంచాలన్నారు.యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ని సహించేది లేదని పోలీసులను ఆదేశించినారు.అనంతరం తన ఆదేశాల మేరకు బెల్ట్ షాపులు నిర్మూలించిన గ్రామస్తులను ఘనంగా సన్మానం చేసి గ్రామలభివృద్ధికి వెంటనే పది లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేశారు.బెల్ట్ షాపులు నిర్మూలించిన గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా నూతన పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి 63 కోట్ల రూపాయల ప్రపోజల్స్ పంపించాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు తొలగింపునకు 15 లక్షలు మంజూరు చేశారు. దళిత వాడల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి 10 కోట్లు ప్రపోజల్స్ పంపించాలన్నారు. గుంతల మయమైన 49 రోడ్లకు మరమ్మతులు చేయడానికి 48 కోట్లకు ప్రపోజల్స్ పంపించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు.మునుగోడు నియోజకవర్గంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న రోడ్ల నూతన నిర్మాణానికి 63 కోట్ల రూపాయలతో మరో ప్రపోజల్ ప్రభుత్వానికి పంపించామన్నారు. విద్యుత్ పనుల అభివృద్ధికి 4 కోట్లు మంజూరు చేయిస్తానన్నారు. మరో 47 కోట్లకు ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించామన్నారు. నియోజకవర్గంలో 24 గంటలు భద్రతతో కూడిన నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి చేయాల్సిన పనులు, వాటికి అవసరమయ్యే నిధుల సమీకరణకు సంబంధించి ప్రపోజల్స్ తయారు చేయాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రులు నిర్వహించు భక్తులు

# పోలీస్ స్టేషన్లో ఆన్లైన్ చేయించుకోవాలి

## డీజేలకు అనుమతి లేదు

## చింతపల్లి ఎస్సై బి.యాదయ్య

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం లోని గణేష్ మండపం నిర్వాహకులు చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఆన్లైన్ చేయించుకోవాలని చింతపల్లి ఎస్సై బి.యాదయ్య నిర్వాహకులకు సూచించారు. చింతపల్లి మండలంలో 34 గ్రామపంచాయతీలు ఉన్నాయని, ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసే ప్రతి మండపం వద్ద నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని చింతపల్లి ఎస్సై బి. యాదయ్య తెలిపారు. నిమజ్జనం రోజు రాత్రి వరకు ఉండకుండా తొందరగా తగు జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం చేయాలి. డి.జే.లు పెట్టినట్లయితే అట్టి డి.జే.లను సీజ్ చేసి కేసు నమోదు చేయబడునని ఎస్సై తెలిపారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## రాందాస్ శ్రీనివాస్



మర్రిగూడ మేజర్ న్యూస్‌: నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల కేంద్రానికి చెందిన పిట్టల చిన్న తిమ్మయ్యకు 30,000, గ్యార యాదయ్యకు 30,000 రూపాయల విలువ గల చెక్కులను బాధితులకు అందజేసి మాట్లాడారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మునుగోడును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మునుగోడును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబట్టే దిశగా ముందుకు వెళుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు శేఖర్, కాంగ్రెస్ యువజన నాయకులు కొడాలి అల్వాల్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని మంత్రి, ఎమ్మెల్యేకు అభ్యర్థన



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నీర్మెంల గ్రామంలోఇటీవల కురిసిన భారీ వర్షాలకు శిథిలమైన నిరుపేద కుటుంబం నోముల లింగయ్య ఇల్లు, అప్పట్లో ఇందిరా గాంధీ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇల్లు ఇది పూర్తిగా శిథిలావస్థకు చేరుకుం ది, నోముల లింగయ్య కుటుంబం, తనకు కొంతకాలం క్రితం పక్షవాతానికి గురయ్యారు. మాటలు రావు చెవులు వినిపించవు ఇంటి వద్దని వేవళిని స్థితిలో ఉన్నారు, ఇందిరా గాంధీ ఇచ్చిన ఇంటిలో గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు, రెక్క ఆడితే గాని డొక్కాడని కుటుంబం వీరిది ఇటీవల ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు తన ఇల్లు ముందు భాగం వర్షానికి తడిచి కూలిపోయింది, ఇంటి లోపల స్లాబ్ యొక్క ఏరియా మొత్తం పెచ్చులు ఊడి శిథిలావస్థలో ఉంది ఏ రాత్రి కూలిపోతదో కూడా తెలియని పరిస్థితి నెలకొంది ఈ పరిస్థితులలో ఆ కుటుంబం బిక్కుబిక్కుమంటూ జీవనం జరుపుతున్నారు. తమను మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం ఆదుకోవాలని, నోముల లింగయ్య వేడుకున్నారు.

# కూనూరు నర్సింహా దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్ పార్టీ బి.సి సెల్ మండల అధ్యక్షుడు కూనూరు ముత్తయ్య గౌడ్ తండ్రి కూనూరునరసింహ గౌడ్  దశదిన కర్మ కార్యక్రమానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచ్చేసి నర్సింహా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల కార్యదర్శి పోశబోయిన మల్లేశం, నాయకులు కన్నెబోయిన బలరాం, బందెల రాములు,కమ్మంపాటి శ్రీనివాస్ గౌడ్,పున్న వెంకటేశం, ఎండి అమేర్,బండ శ్రీనివాస్ రెడ్డి, ఆవుల శ్రీధర్,కంకల హరిష్, కళ్ళెం స్వామి పాల్గొన్నారు.




# అధికారులు అందరు రేపటి నుండి ఇంటింటి సర్వేలో పాల్గొనాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి ఇంటికి బ్లీచింగ్ పౌడర్ వెదజల్లాలని, యాంటీ లార్వా స్ప్రే చేయాలని, వీధులను పరిశుభ్రం చేయాలని, మురికి నీటిలో దోమలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు రేపటి లోపు క్లోరినేషన్ పరీక్ష చేసి ప్రజలకు త్రాగునీరు అందించాలని మిషన్ భగీరథ ఎఈని ఆదేశించారు. వైద్య సిబ్బంది టీమ్‌లుగా ఏర్పడి ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు చేపట్టాలని అలాగే 15 రోజులలో 3 సార్లు ఫీవర్ సర్వే చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డియంహెచ్‌ఓని ఆదేశించారు. అలాగే గ్రామంలో పల్లె దావఖానా త్వరగా పూర్తి చేసుందుకు కాంట్రాక్టర్ తో మాట్లాడాలని ఎఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ సూర్యనారాయణ, డిప్యూటీ డియమ్‌హెచ్‌ఓ నిరంజన్, ఎంపిఓ పాండురంగ, కార్యదర్శి అభిలాష్ ఎయన్ యమ్‌లు అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# పల్లపు జంగయ్య మృతి బాధాకరం

## మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల సహాయ కార్యదర్శి పల్లపు లక్ష్మయ్య తండ్రి పల్లపు జంగయ్య మృతి బాధాకరమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు అన్నారు. మండల పరిధిలోని గోడకండ్ల గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త పల్లపు. జంగయ్య బుధవారం మృతి చెందారు. ఆయన పార్థివ దేహానికి భారత కమ్యూనిస్టు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో యాదగిరిరావు పూలమాలలు వేసి, నివాళులర్పించి, మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పల్లపు .లక్ష్మయ్యను ఓదార్చి ఆయన కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే .వెంకటయ్య, మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, గ్యార. పరుశరాములు, గ్యార. పెద్దయ్య, కొడుదూటి సైదులు, గిరి వెంకటమ్మ, పి.ముత్యాలు, కే ముత్యాలు, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ మృతి బాధాకరం

## కుటుంబానికి 5000 రూ. ఆర్థిక సహాయం

## మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సమైక్య నగర్ కాలనీలో జక్కుల శంకర్ చనిపోవడం బాధాకరమని మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్ అన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. జక్కుల భాస్కర్, కుమార్, శ్రీరాములు, శీను, విజయ్ పాల్గొన్నారు.

# చింతలపాలెం మండలంలో వేల ఎకరాలలో పంట నష్టం





చింతలపాలెం మేజర్ న్యూస్‌: చింతలపాలెం మండల కేంద్రంలో ఈ భారీ వర్షాల కారణంగా వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని అసలు రెండు సంవత్సరాలుగా రైతుల పరిస్థితి బాగోలేదని దిగుబడి తక్కువగా ఉండి రేటు లేక పూర్తిగా నష్టపోయి ఉన్నామని ఇప్పుడు మళ్లీ భారీ వర్షాలకు కారణంగా వేసిన పంట మొత్తం నాశనం అయిందని ఏ అధికారి మా పొలాలలను పట్టించుకోవడం లేదని వజినేపల్లి, బుగ్గమాదారం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

***నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలిః ఉస్తెల నారాయణ రెడ్డి***

గత వారం రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బుధవారం చింతలపాలెం మండలంలో భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ అకాలంగా కురిసినటువంటి భారీ వర్షాలకు మండలంలో సాగుచేసినటువంటి పత్తి, మిరప, వరి పొలాలు, పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంటలను గుర్తించి వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి ప్రతి ఎకరాకు 25 వేల రూపాయల నష్ట పరిహారం తక్షణమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామ శాఖ కార్యదర్శి దొంగల అంకరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొండపాటి వెంకటరెడ్డి, సిపిఐ నాయకుల చిత్తలూరి వీరబాబు, జియాలుద్దీన్, శాగంరెడ్డి కోటిరెడ్డి, చింతిరాల రామారావు, గంధం మంగయ్య, చింతల కృష్ణ, రామాంజి, కాటెబోయిన పుల్లయ్య శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రోత్సవ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

## ఎస్సై మహేంద్ర నాథ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఈనెల ఏడవ తేదీ నుండి నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక విగ్రహాల, మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతులు తప్పనిసరి అని ఎస్సై మహేంద్రనాథ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ శాఖ అనుమతులు పొందడానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల అనుమతి కొరకు ఉత్సవ కమిటీ సభ్యుల, మండపాల వివరాలను ఆన్లైన్ దరఖాస్తు ఫారంలో తెలియపరచి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తు ఫారంతో పాటు విద్యుత్ శాఖ అనుమతి హౌస్ ఓనర్ పర్మిషన్, సౌండ్ స్పీకర్స్ అనుమతి అప్లికేషన్ పోలీస్ స్టేషన్ నందు సమర్పించాలని పేర్కొన్నారు. డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. తప్పనిసరిగా అనుమతులు తీసుకున్న తర్వాతే ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల, విగ్రహాల ఏర్పాటు చేసుకోవాలని, ఉత్సవ ప్రారంభం నుండి పూర్తి అయ్యేవరకు మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులదే బాధ్యత ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపైనే ఉంటుందని తెలిపారు.ఎలాంటి సంఘటనలు జరిగిన ఉత్సవ కమిటీ సభ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

# ఉచిత గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ చేసిన హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

## గ్రేటర్ పరిధిలో బుధవారం 28,700 ఉచిత విగ్రహాల పంపిణీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):బుధవారం రోజు అమీర్పేటలోని స్వర్ణ జయంతి కాంప్లెక్స్ లో మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మట్టి గణేష్ విగ్రహాలను ఉచితంగా హెచ్ఎండిఏ ఉద్యోగులకు పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ జెయింట్ కమిషనర్ కోట శ్రీవాత్స , సెక్రటరీ చంద్రయ్య డిటిసిపీ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, హెచ్ఎండిఏ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్స్ విద్యాధర్ , ఎసిసిపి గంగాధర్, ఇంజనీరింగ్ సిఈ పరంజ్యోతి , సీఈఓ విజయలక్ష్మి , ఈ ఈ లు ధన్మోహన్ సింగ్ ,శంకరయ్య ఉద్యోగులు పాల్గొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పలు ప్రాంతాల్లో మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. బుధవారం రోజు ఈ క్రింది కాలనీలో పంపిణీ చేసిన ప్రాంతాలు ఆరోగ్యశ్రీ కాలనీ జూబ్లీహిల్స్, రోడ్ నెంబర్ 10 ఐఏఎస్ క్వార్టర్స్, హిందూ న్యూస్ పేపర్ ఆఫీస్ పరిధిలో, బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్, జూబ్లీహిల్స్ టూబ్స్ రెస్టారెంట్, పెద్దమ్మ టెంపుల్ జూబ్లీహిల్స, రైతు బజార్ మెహిదీపట్నం, శిల్పారామం హైటెక్ సిటీ, ట్యాంక్ బండ్, సెక్రటేరియట్, ప్రియదర్శిని పార్క్ సరూర్నగర్, రాజీవ్ గాంధీ పార్క్ వనస్థలిపురం, తార్నాక కమర్షియల్ కాంప్లెక్స్, ఇందు అరణ్య నాగోల్, హైదరాబాద్ జిందాబాద్ మొబైల్ టీం ప్రాంతాలలో హెచ్ఎండిఎస్ సిబ్బంది 28,700 విగ్రహాల ఉచిత పంపిణీ చేశారు దన్మోహన్

# మట్టి గణపతినే పూజిస్తా

## ప్రతి ఒక్కరు మట్టిగణపతిని పూజించండి -హీరోహిన్ రితూ వర్మ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మట్టి గణపతినే పూజిస్తానన ప్రముఖ హీరోహిన్ రితూ వర్మ పేర్కొన్నారు. వాసవి యువజన సేవ సంఘం మట్టి గణపతి ని అందుకున్నారు. మట్టి గణపతి ని చూసి చాలా బాగుందని ఈ గణపతినే ఈ వినాయక చవితి కి పూజిస్తాం అని హీరోహిన్ రితూ వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పుట్టా రామకృష్ణ, సూర్య రావు, కొండ రావు (బుజ్జి), మహేష్, నవీన్, అనిల్, భరత్, యతి రాజు, దిలీప్, భగవస్, సూర్య, ప్రవీణ్, వంశీ, మణికంఠ, శ్రీనాథు శ్రీనివాస రావు తదితరులు పాల్గొ న్నారు.

## రాహుల్ మిశ్రా హైదరాబాద్‌లో తన రిటైల్ నెట్‌వర్క్‌ను విస్తరించింది



హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ సాంస్కృతిక జిల్లాలో సరికొత్త ఫ్లాగ్‌షిప్ స్టోర్ బంజారా హిల్స్ రాహుల్ మిశ్రా కోచర్ మరియు అఫ్వైర్ రాహుల్ మిశ్రాను రిటైల్ చేస్తుంది, భారతదేశంలోనే గ్లోబల్ డిజైన్ హౌస్ ఉనికిని విస్తరింపజేస్తూ హైదరాబాద్‌లోని టోనీ బంజారాహిల్స్‌లో తన తాజా ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ప్రారంభించడం పట్ల రాహుల్ మిశ్రా ఆనందం వ్యక్తం చేశారు . అమిత్ ఛబ్రా రూపొందించిన ఈ కొత్త మరియు మొట్టమొదటి-రకం రిటైల్ స్పేస్‌తో, రాహుల్ మిశ్రా ఇప్పుడు ముంబై, న్యూఢిల్లీ మరియు హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా 4 స్టోర్‌లను కలిగి ఉన్నారు.స్లో ఫ్యాషన్ బ్రాండ్ ఎథోస్‌కు కట్టుబడి, భారతదేశంలోని స్థానిక క్రాఫ్ట్ కమ్యూనిటీలకు సాధికారత కల్పిస్తూ, స్టోర్ సెరిబ్రల్ చిక్ మరియు ఇన్వెంటివ్‌నెస్‌తో నిండి ఉంది, అరుదైన రాహుల్ మిశ్రా కోచర్ సేకరణలను వివరించడానికి మరియు అన్‌మాస్క్ చేయడానికి అన్వేషణాత్మక ప్రయాణాన్ని తక్షణమే ప్రారంభించేలా ప్రేరేపిస్తుంది. తెలివిగా క్యూరేటెడ్ లగ్జరీ రిటైల్ ఎక్స్‌పీరియన్స్, ఇది ఒకరి ఉత్సుకతకు ఆజ్యం పోస్తుంది. నిధి వేటలో ఉన్నట్లుగా హాట్ కోచర్ యొక్క కొన్ని అసాధారణమైన రత్నాలను విప్పండి.రాహుల్ మిశ్రా హైదరాబాద్ ది స్టోర్ డిజైన్ ఈ విశాలమైన రిటైల్ స్థలం వెనుక ఉన్న ప్రేరణ హైదరాబాద్ రాళ్ల నుండి వచ్చింది, అయితే సీలింగ్ హుస్సేన్ సాగర్ సరస్సు నుండి ప్రేరణ పొందింది. స్టోర్ యొక్క ఆకర్షణీయమైన ముఖభాగం రాహుల్ మిశ్రా యొక్క సిగ్నేచర్ ట్రోంప్ ఎల్'ఓయిల్ టెక్నిక్‌తో సులభంగా ప్రతిధ్వనిస్తుంది, ఇది అతను తన కోచర్ క్రియేషన్స్‌లో తరచుగా ప్రయోగాలు చేసి చూపరుల దృష్టిని ఆకర్షించింది.

## న్యూ మోడల్ హైస్కూల్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం




చార్మినార్, మేజర్ న్యూస్:ట్రాఫిక్ నిబంధనలపై న్యూ మోడల్ హైస్కూల్ నందు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ చార్మినార్ డివిజన్ ఏసీపీ లక్ష్మణ్, బహదూర్‌పురా ట్రాఫిక్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ కరుణ కుమార్, దూద్‌బౌలి కార్పొరేటర్ సలీమ్ హాజరయ్యారు. ఐసీఐసీఐ లాంబార్డ్ ఇం చార్జి అధికారులు ఈ అవగాహన కార్యక్రమాన్ని న్యూ మోడల్ హైస్కూల్‌లో నిర్వ హించారు. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలకు, వారి తల్లిదండ్రులకు 100 హెల్మె ట్లను పంపిణీ చేశారు. . ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రో డ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికార్లు విజ్ఞప్తి చేశారు.

## అక్టోబర్ 4 నుంచి ఎస్ఎఫ్ఏ చాంపియన్‌షిప్



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత్‌లో అతి పెద్ద మల్టీ స్పోర్ట్ స్కూల్ ప్లాట్ ఫామ్ అయిన స్పోర్ట్స్ ఫర్ ఆల్ (ఎస్ఎఫ్ఏ) కొత్త ఎడిషన్‌ను ప్రకటించింది. ఎస్ఎఫ్ఏ చాంపియన్‌షిప్స్ 2024%–%25 అక్టోబర్ 4న ప్రారంభం కానుంది. దేశంలోని 10 నగరాల్లో జరిగే ఈ మెగా ఈవెంట్‌లో 7 వేలకు పైగా దేశంలోని అత్యుత్తమ పాఠశాలల నుంచి లక్షా 50 వేల మంది క్రీడాకారులు పోటీ పడనున్నారు. పది నగరాల్లో 31క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తారు. తొమ్మిదేళ్ల ఎస్ఎఫ్ఏ చాంపియన్‌షిప్స్ చరిత్రలో తొలిసారి నాగాలాండ్ (దిమాపూర్)లోనూ పోటీలు జరగనున్నాయి. ఈ మెగా ఈవెంట్‌కు రిజిస్ట్రేషన్లను %ఋఋఋ.ూఖీూౄూౄూ్.ఔఠీఎ% వెబ్ సైట్‌లో ప్రారంభిచినట్లు నిర్వాహకులు తెలిపారు. 2015లో ముంబైలో ఎస్ఎఫ్ఏ చాంపియన్‌షిప్స్ నిలకడగా, వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటివరకు హైదరాబాద్, ఉత్తరాఖండ్, పుణె, ఢిల్లీ, బెంగళూరు,ఇండోర్, అహ్మదాబాద్, జైపూర్‌లో 21 చాంపియన్‌షిప్స్ జరిగాయి. 2024 ఎడిషన్ పోటీలు ఉత్తరాఖండ్‌లో మొదలవుతాయి. డిసెంబర్ 1%–%16వ తేదీల్లో జైపూర్ వేదికగా ఫైనల్ చాంపియన్‌షిప్ జరుగుతుంది. ఎస్ఎఫ్ఏ చాంపియన్‌షిప్స్ ను నిర్వహించడమే కాకుండా దేశ వ్యాప్తంగా అట్టడుగు స్థాయిలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని ఎస్ఎఫ్ఏ వ్యవస్థాపక సభ్యుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజాస్ జోషి తెలిపారు. క్రీడాకారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఒక బటన్‌ను క్లిక్ చేయడం ద్వారా ప్రతిభను కనిపెట్టడానికి ఒక ఏకీకృత ప్లాట్‌ఫారమ్ ను నిర్మించామని తెలిపారు. ఈ చాంపియన్ షిప్స్‌లో ఇప్పటికే 7 వేల పాఠశాలలకు చెందిన 3.5 లక్షల మంది యువ క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకున్నారని వెల్లడించారు.

## బీసీ హక్కులపై హిందూ బిసి మహాసభ అధ్యక్షుని నిరాహారదీక్ష

- బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ డా పూర్ణచంద్ర రావు సానుభూతి
- బీసీల హక్కుల పోరాటాలు ఇకపై ఉధృతమే అని వెల్లడి



మేజర్ న్యూస్ (సిటీ బ్యూరో): కామారెడ్డి బిసి డిక్లరేషన్ సత్వర అమలు కోసం గత 11 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న హిందూ బిసి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ ని, ఏపీ బహుజన్ సమాజ్ పార్టీ కోఆర్డినేటర్, రిటైర్డ్ డీజీపీ డా పూర్ణచంద్ర రావు పరామర్శించారు. బుధవారం హైదరాబాద్ లో గాంధీ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా సానుభూతి ప్రకటించి, వారి పోరాటానికి మద్దత్తు ప్రకటించారు. బత్తుల సిద్దేశ్వర్ గత 11 రోజులుగా ఎన్నికలకు వెళ్లే ముందు బీసీలకు 42 శాతం కోటా అమలు చేయాలని, సమగ్ర కుల గణనను వెనువెంటనే చెప్పట్టాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గాంధీ దవాఖానలో సిద్దేశ్వర్ గారిని కలిసి ఆయనకు సంఘీభావం ప్రకటిస్తూనే, పోరాటాన్ని తీవ్రం చేయటంకోసం ఆయనను నిరాహారదీక్ష విరమించాల్సిందిగా కోరారు. ఐతే అయన,ప్రభుత్వం నుండి స్పందన వచ్చి, పాజిటివ్ ప్రకటన వచ్చేవరకు దీక్ష విరమించేది లేదని స్పష్టం చేశారు."మేము ఈ సందర్భంగా ఇన్ని రోజులు దీక్ష చేస్తున్నా, ప్రభుత్వం స్పందించకపోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజా ఉద్యమాల్లో ముందు నిలిచి తూటాలను, లాఠీలకు అడ్డునిలిచిన బీసీలు ఇప్పుడు వారి హక్కుల కోసం ఉద్యమిస్తున్నారు. ఇది తీవ్రతరం అయ్యే విధంగా ఉస్మానియా, సెంట్రల్ యూనివర్సిటీలో త్వరలో ఉద్యమాలు మొదలు కాబోతున్నాయి. ప్రభుత్వానికి మేము ఇదే హెచ్చరిక చేస్తున్నాము, బీసీ హక్కులపై ఎంత కాలయాపన చేస్తే అంత మీకే నష్టం అన్నారు.బీసీలు తెలంగాణాలో రాజకీయంగా తీవ్రంగా నష్టపోయారు. 60 శతం జనాభా నుండి కేవలం 16 శాతం మాత్రమే గత 16 ఎన్నికల్లో అసంబ్లీకి వెళ్లారు. 1741 ఎమ్మెల్యేలలో కేవలం 279 మంది మాత్రమే బీసీలు. అదే రెడ్లు, వెలమలు, చివరికి ఒక జిల్లాకు పరిమితమైన కమ్మవారు అత్యధిక శాతంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ మేధావి ఫోరం కన్వీనర్ చిరంజీవులు,రిటైర్డ్ ఐఏఎస్ బీఎస్పీ అధ్యక్షులు మంద ప్రభాకర్, ఉపాధ్యక్షులు కృష్ణ, ఎస్. సూర్యారావు లు సిద్ధేశ్వర్ ను పరామర్శించారు.

## విజయ భాస్కర్ కు ఉత్తమ ఉపాధ్యాయ జాతీయ అవార్డు



చార్మినార్, మేజర్ న్యూస్:డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 137 వ జయంతి సందర్భంగా యువతేజ ట్రస్ట్ మరియు కలాం విజన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 14 వ తేదీన తిరుపతి లో డాక్టర్ ఎస్.విజయ భాస్కర్ కు ఉత్తమ జాతీయ ఉపాధ్యాయ అవార్డ్ ప్రధానం చేయనున్నట్లు ఆ సంస్థ ల కన్వీనర్ సంపత్ నేడొక ప్రకటనలో తెలిపారు. డాక్టర్. ఎస్. విజయ భాస్కర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల శాలిబండ లో స్కూల్ అసిస్టెంట్ తెలుగు గా విధులు నిర్వహిస్తు సాహిత్య, సాంస్కృతిక, సామాజిక, విద్యా రంగాలలో చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి విజయ భాస్కర్ ను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.డాక్టర్. ఎస్. విజయ భాస్కర్ 10 పుస్తకాలను ప్రచురించారని, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ప్రచురిస్తున్న పాఠ్య పుస్తక రచయితగా, ప్రముఖ దిన పత్రికలలో ప్రతిరోజూ పరిశోధన, సాహిత్య, సామాజిక కవితలను, వ్యాసాలు ప్రచు రిత మవుతాయని ఆయన తెలిపారు. డాక్టర్. ఎస్. విజయ భాస్కర్ విద్యా రంగంలో చేస్తున్న కృషికి ప్రభుత్వం, వివిధ స్వచ్ఛంద సంస్థలు గతంలో ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు ను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రదానం చేసినట్లు చెప్పారు.



లాల్ దర్వాజాలో ఏర్పాటు చేసిన గణనాధునికి ప్రతిష్టాపన (ఆగమన్) కార్యక్రమంలో పాల్గొని స్వాగతం పలుకుతున్న మొగల్పురా ఇన్స్పెక్టర్ పిడిఎన్ ప్రసాద్ చిత్రంలో సంఘ సేవకులు రాకేశ్ తివారి నిర్వాహకులు, శశాంక్ తివారి తదితరులు

# డిప్యూటీ సి.ఎం.కు తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ తరపున వినతిపత్రం అందజేత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రెటరి ఏలూరి శ్రీనివాస్,సభ్యులు ఏ. సత్యనారాయణ,డా. ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్)ల ఆధ్వర్యంలో బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారినికల్సి ఒకరోజు వేతనం వర ద బాధితుల సహాయ నిధికి సెప్టెంబర్ నెల జీతంలో తీసుకోవల్సిందిగా వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్యామ్,కస్తూరి వేంకటేష్,ముత్యాల సత్యనారాయణగౌడ్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్




అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః అడవిదేవులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లకు ఎస్సై వి. శేఖర్ కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలు శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని కోరుతూ పాత నేరస్తులను సక్రమ పద్ధతిలో ఉండాలని హెచ్చరించడనైనది. అదే విధంగా ముందస్తు చర్యలలో భాగంగా రౌడీ షీటర్‌లను ఎమ్మార్వో ముందు హాజరు పరిచి బైండోవర్ చేయనైనది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే



చండూర్ మేజర్ న్యూస్ః మండల పరిధిలోని తాస్కానిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వర్కాల సత్తయ్య(64) పార్థీవ దేహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆర్థిక సహాయం చేసిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, సత్తయ్య మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, గుర్రం వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, కౌన్సిలర్లు, అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, పెద్దగోని వెంకన్న, గోపిడి వెంకట్ రెడ్డి, బొడ్డు సతీష్, కావాలి యాదగిరి, కురుపాటి సుదర్శన్, గోన, హరినాధరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం సమక్షంలో కాంగ్రెస్‌లో పలువురు చేరికలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బుధవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామానికి చెందిన నాయకులు వారాల రామచంద్రారెడ్డి మరియు బొక్క మల్లారెడ్డి తో సహా 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చేరిక ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మేకల రామక్రిష్ణ రెడ్డి మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి ,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మర్రి నర్సింహా రెడ్డి ,జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల రామకృష్ణారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నారి మహేష్ ,మండల నాయకులు చిలుకల సంతోష్ యాదవ్, సరుసాని వెంకట్ రెడ్డి ,నోముల శేఖర్ రెడ్డి, ఏనుగు లింగారెడ్డి ,చిలుకల శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డిండి ప్రాజెక్ట్ నుండి నేరేడుగొమ్ము మండలానికి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

### హర్షం వ్యక్తం చేసిన ముక్కమల్ల వెంకటయ్య గౌడ్



నేరేడుగొమ్ము మేజర్ న్యూస్ః డిండి ప్రాజెక్ట్ నుండి నేరేడుగొమ్ము మండలంలో ఉన్న కుంటలను నింపడానికి మంగళవారం డిండి మండల పరిధిలోని కామేపల్లి గ్రామం వద్ద కాల్వ ద్వారా నీటిని విడుదల చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలునాయక్ నేరేడుగొమ్ము మండలానికి నిటిని విడుదల చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసి నేరేడుగొమ్ము మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచామని, వ్యవసాయాన్ని పండుగల మార్చడమే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని, ఇది రైతు ప్రభుత్వమని కొనియాడారు. పది మంది చెంచులు వరదలో చిక్కుకున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునయాక్ వెంటనే స్పందించి పోలీస్‌లను అధికారులను, అప్రమత్తం చేసి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి చెంచులను కాపాడినట్లు తెలిపారు.

### జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఆర్థిక సహాయం అందజేత



రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మోత్కుపల్లి ఎల్లమ్మ ఇటీవల మరణించగా బుధవారం జై భీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరమార్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోంతి ప్రవీణ్, జై భీమ్ యూత్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు భూపతి మహేష్, కార్యదర్శి భూపతి బాలకిషన్, తాళ్లపల్లి శ్రీకాంత్, మోత్కుపల్లి యాదగిరి, సోములు, భూపతి మహేందర్, దుర్గేష్, మోత్కుపల్లి నరింహులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక వ్యక్తులకు కౌన్సిలింగ్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : వినాయక నవరాత్రోత్సవాలు, దసరా పండుగ పురస్కరించుకొని ముందస్తుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాలిగౌరారంలోని కొంతమంది రౌడీషీటర్లను, సమస్మాత్మక వ్యక్తులను శాలిగౌరారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినట్టు ఎస్ఐ సైదులు తెలి పారు. ఎవరైనా అసాంఘీక చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీస్ వారికి సహక రించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. అనంతరం వారిని తహసిల్దార్ పి. యాదగిరి, ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తుర్భా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



తిరుమలగిరి సాగర్ మేజర్ న్యూస్ః తిరుమలగిరి మండల కేంద్రంలోని కస్తుర్భా గాంధీ బాలికల పాఠశాలను మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సందర్శించారు. విద్యార్థిల సమస్యలు అడిగి తెలసుకొని వారికి నాణ్యమైన విద్య, భోజనం అందించాలని పాఠశాల యాజమాన్యానికి కోరడం జరిగింది. తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి బాలికలు చదువుకోవడానికి బిల్డింగ్ లేక వర్షాకాలంలో ఇబ్బంది పడుతుండటం వలన త్వరగా బిల్గిండ్ పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కురాకుల వెంకటేశ్వర్లు, జాటావత్ రవి నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపీ అనుమలు ఏడుకొండలు, నాసర్ రెడ్డి, మెండే సైదులు, రామావత్ రాజేష్ నాయక్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని పడమటిసోమారం గ్రామానికి చెందిన బొమ్మగోని బాలమణి,ఆల్వా బాల్‌రెడ్డి,బద్దం యాదమ్మ,తలబోయిన సాయిలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మాజీ జెడ్పిటీసీ సందిగారి బస్వయ్య చేతుల మీదగా లబ్దిదారులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మగోని బస్వయ్య గౌడ్, ఆలయ మాజీ చైర్మన్ అల్వా వీరా రెడ్డి,ఎర్రబోతు శ్రీనివాస్‌రావు, గ్రామశాఖ అధ్యక్షుడు అల్వా రామకృష్ణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామ్‌కొండల్, మాజీ ఉప సర్పంచ్ దాసరి చంద్రకళబస్వయ్య, నాయకులు తంతరపల్లి ప్రదీప్ గౌడ్,కుంభం భాస్కర్ గౌడ్, బద్దం అంజయ్య, ఎర్రబోతు నర్సింగ్‌రావు, దేశం శ్రీనివాస్ గౌడ్,బుర్రి బిక్షపతి గౌడ్, విజయ్ గౌడ్, శ్రీశైలం, బాల్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ కార్యకర్తను పరామర్శించిన బొక్క జైపాల్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని అన్నంపట్ల గ్రామానికి చెందిన మండల జాగృతి కన్వీనర్ నిరుడు జగన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలిసిన వెంటనే రైతు సమన్వయ సమితి మాజీ మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి బుధవారం ఎయిమ్స్ ఆసుపత్రిలో నిరుడు జగన్‌ను పరామర్శించారు.వారితో పాటు బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ ఉన్నారు.



# వెంటనే పనులను పూర్తి చేయండి

## – కలెక్టర్ హనుమంత్ కే.జండగే



భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం బైపాస్ వద్ద నిర్మాణ దశ చివరలో ఉన్న డా॥బిఆర్ అంబెద్కర్ భవన నిర్మాణ పనులు ఈనెల చివరి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుంత్ కే.జండగే ఇంజనీర్లను ఆదేశించారు.అంబెద్కర్ భవన నిర్మాణ పనులను బుదవారం కలెక్టర్ పరిశీలించారు.విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని,భవనంనకు పక్కనే ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల భవనంనకు సంబందించిన డ్రైనేజీ సిస్టంను కలిపి ఏర్పాటు చేయాలని అన్నారు.తలుపులు,కిటికిలు చిన్న చిన్న పనులను వెంటనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు.వీరి వెంట పంచాయితి రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గిరిధర్,మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి,పంచాయితి రాజ్ డివిజన్ ఇంజనీరు సుదర్శన రెడ్డి,అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాద్,దళిత ఐక్య వేదిక ప్రతినిధులు బట్టు రామచంద్రయ్యచమున్సిపాల్ కో-అప్షన్ సభ్యులు ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగారం అంజయ్య,కౌన్సిలర్స్ పడిగెల రేణుక ప్రదీప్,ఈరపాక నరసింహ,భువనగిరి పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు కూర వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

# పలు అంగన్వాడీలను సందర్శించిన జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి



భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃబుదవారం మండల పరిదిలోని నందనం సెక్టార్‌లోని నందనం-1,నందనం-2,అనాజిపూరం-1,అనాజిపురం-2 కేంద్రాలను జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి సందర్శించినారు.ఈ సందర్బంగా మాటలాడుతు కేంద్రాలను ఉదయం 9 గంటలలోపు తెరిచి సాయంకాలం 4 గంటల వరకు రగ్భినీలకు, బాలింతలకు,చిన్నారులకు పలు సేవలను అందించాలని వివరించారు. అంగన్వాఢీ కేంద్రాలకు పంపిణి చేసిన అహర పదార్దలు పాలు, గ్రుడ్లు, పప్పు, బాలమృతం వంటి వాటిని ముందుగా నాణ్యమైన వాటిని మాత్రమే బయోమెట్రిక్ వేసి సప్లయి నుండి తీసుకోవాలని సూచించారు.ప్రతి రోజు కేంద్రాలకు పోయినప్పుడు ముందుగా అహర పదార్ధాలను పరిశీలించి పాడైపోయిన వాటిని తీసి వేసి మంచివి మాత్రమే పిల్లలకు ఇవ్వాలని తెల్పారు.ప్రతి రోజు ఆరోగ్యలక్ష్మి పధకంలో భాగంగా గర్భినాలకు,బాలింతలకు,ప్రీస్కూల్ పిల్లలకు వండిన పోషర ఆహరంను వడ్డించాలని తెల్పారు.గర్భినీలు,బాలింతలు,చిన్నారుల వచ్చిన వారి హజరు మాత్రమే వేయాలని తెల్పారు.ప్రతి నెల 2 సార్లు టెక్ హోం అనగా 1వ తేదిన మరియు 16వ తేదిన టెక్ హోం రేషన్‌గా 16 గుడ్లను మంచి వాటిని ఇవ్వాలని తెల్పారు.వారి నుండి అక్నోలాడ్జిను తీసుకోవాలని సూచించారు.సెప్టెండర్ 1వ తేది నుండి 30వ తేది వరకు పోషణమాస కార్యక్రమములను నిర్వహించి,ప్రజలలో మంచి అహరపు అలవాట్లపై అవగాహన కల్పించాల్సినదిగా ఆదేశించారు.అంగన్వాడీ టీచర్లు,అయాలు విధులలో ఎలాంటి అలసత్వం చూపిన కఠినమైన చర్యలు తీసుకోబడునని తెల్పారు.

# స్వామి రామానంద తీర్థ సంస్థలో ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు

## – లక్ష్మీ




భువనగిరి మేజర్‌న్యూస్ఃస్వామి రామానంద తీర్థ సంస్థలో ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కలవని పిఎస్ఎస్ఆర్ లక్ష్మీ తెల్పారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆద్వర్యంలో స్వామి రామానంధ తీర్ద సంస్థలో గ్రామీణ నిరుద్యోగ యువతీ కువకులకు ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెల్పారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా "దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన" పధకంను గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బేసిక్ కంప్యూటర్ కోర్సును 3 నెలలో నేర్పించబడునని తెల్పారు. ఉచిత శిక్షణతో పాటు భోజనం మరియు వసతి కలదని తెల్పారు.ఇంటర్ పాసై 18-35 సంవత్సరాల మధ్య వారు అర్హులని తెల్పారు.ఈనెల 9వ తేది లోపల ధరకాస్తు చేసుకోవాలని తెల్పారు.ఎస్సీ,ఎస్టీ మరియు మైనార్టీ అభ్యర్దులకు అవకాశాలు కలవని తెల్పారు.అందుకు సెల్ నెంబరు 9133908000, 913308111,9133908222కు ఫోన్ చేయగలరు.

# మండల అబివృద్ధి పనుల పై సమీక్ష

## – యన్.శోభారాణి



భువనగిరి మేజర్‌న్యూస్ఃజిల్లా ప్రజా పరిషత్ కార్యలయంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి యన్.శోభారాణి అధ్యక్షతన మండల అబివృద్ది పనులపై మండల పరిషత్ ప్రత్యేక అధికారుల విధి విధానాలపై 15వ అర్దిక సంఘం నిధుల పర్యవేక్షణపై అవగాహన కల్పించడం జరిగినది.మండల అబివృద్ది పనుల పురోగతి,ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమములో జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి టి.నాగిరెడ్డి,మండల ప్రత్యేక అధికారులు,మండల పరిషత్ అబివృద్ది అధికారులు,పర్యవేక్షకులు పాల్గోన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి

## – ఆనగంటి వెంకటేష్

భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో గత కోన్ని రోజులు కురుస్తున్న బారి వర్షాల వలన ప్రజలకు అనారోగ్యాల బారిన పడుతున్నారని ,అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీని అమలు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ సందర్బంగా భువనగిరి పట్టణంలోని కార్యలయంలో పాల్గోని మాటలాడుతు నెలరోజులుగా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాదులు ప్రభలుతున్నాయని,దానితో విషజ్వారాలు,డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులతో




ప్రజలు అల్లాడుతున్నారని తెల్పారు.ఇప్పటి వరకు అధికార లెక్కల ప్రకారం 2,93లక్షల మంది వివిధ వ్యాధుల బారిన పడినారని తెల్పారు.ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సేవలే లేవు అని అన్నారు.అందుకే జిల్లాకో మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.ప్రజలకు మెడికల్ క్యాంపులు,అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు.సరిపడు వైద్యులను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పలపల్లి బాలకృష్ణ,జిల్లా కమీటి సభ్యులు ఎండి సలీం,బండారు శ్రవణ్ పాల్గోన్నారు.

# మదర్ తెరిసా హై స్కూల్‌లో వ్యక్తిత్వ వికాస శిక్షణ

## – సురేష్




భువనగిరి మేజర్‌న్యూస్ఃవాసవి క్లబ్ యాదాద్రిభువనగిరి ఆద్వర్యంలో బుదవారం భువనగిరి పట్టణంలోని ప్రముఖ ప్రైవేట్ పాఠశాల మదర్ తెరిసా హై స్కూల్ నందు వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమమును నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు కట్ట వేణుగోపాల రావు,గుండ్లపల్లి రాజేష్ ఇంపాక్ట్ మోడిటేషన్ వక్తలుగా విచ్చేసి విలువైన సందేశాలను విద్యార్దులకు వివరించారు.ఈ కార్యక్రమములో క్లబ్ అధ్యక్షులు జీడిగం లక్ష్మయ్య,జనరల్ సెక్రటరీ సుగ్గుల చంద్రశేకర్,జాయింట్ సెక్రటరీ కొడితల కరుణాసాగర్,,జిల్లా విద్యా సాగర్,బుస రమేష్,పద్మాల ప్రభాకర్,ఎడవెల్లి వినయ్ ,పాఠశాల కరస్పాండెంట్ సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలకేంద్రం లోని పలు వార్డులలో పర్యటించారు.వంజరి వాడలో అండర్ డ్రైనేజీ పూర్తిగా దెబ్బతినటం వలన భారీగా కురుస్తున్న వర్షాలకు వంజరి వాడ జలమయం అయింది.డ్రైనేజీ పైప్ పగిలి ఇండ్లలోకి నీరు వచ్చి చేరింది.గోళి నరేందర్ రెడ్డి వెంటనే స్పందించి గ్రామ పంచాయతీ సిబ్బందిని పిలిపించి డ్రైనేజీ సమస్యలను పరిష్కారించారు.అదేవిధంగా సంబంధిత అధికారులకు సమాచారం అందజేసి వారితో ఫోన్‌లో మాట్లాడారు.ప్రజలకు ఇబ్బందిగా మారిన డ్రైనేజీ పైప్‌లైన్ మరమ్మతులు వెంటనే చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా గోళి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారీగా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీ పైప్‌లు జామ్ అయ్యి నీరు రోడ్డుపైకి వచ్చి ఇండ్లలో వెళ్తుందని అలాంటి సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని చెప్పడం జరిగిందని తెలిపారు.విషజ్వరాలతో ప్రజలు అల్లాడుతున్న తరుణంలో మురికి నీరు ఇండ్లలోకి రావడం బాధాకరం అన్నారు.ప్రజలకు సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకరావాలని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నరేందర్ రెడ్డి తెలిపారు.వారితో పాటు గోరుకంటి మహేష్,అఖిల్ బాష,షానూర్,తదితరులు పాల్గొన్నారు.



# చలో భువనగిరి లంబాడీ గర్జన

## – రాజు నాయక్ జాదవ్



భువనగిరి మేజర్‌న్యూస్ః లంబాడి హక్కుల పోరాటసమితి యాదాద్రిభువనగిరి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం బుధవారం భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో జిల్లా అధ్యక్షులు రాజు నాయక్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాటలాడుతు త్వరలో భువనగిరిలో 'చలో భువనగిరి లంబాడీ గర్జన'సుమారు 10వేల మందితో నిర్వహించాలని తెల్పారు. ఈ గర్జనలో లంబాఢీల సమస్యలు, డిమాండ్లు,సభా సమీక్షలు ,అందరి అభిప్రాయాలను తీసుకున్నారు. త్వరలో సభ తేదిని డిక్లేర్ చేయడం జరుగుతందని తెల్పారు. ఈ సమావేశంలో సీనియర్ రాష్ట్ర నాయకులు భానోత్ రాములు నాయక్,బానోత్ లక్ష్మీబాయి,జిల్లా ప్రదాన కార్యదర్శి లింగ నాయక్,జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బానోత్ శ్రీను నాయక్,భూక్య రమేష్ నాయక్,తేజావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గోన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సిడిపివో మమత

## పిల్లల ఎత్తు, బరువు, పోషణ పరిశీలన



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ మిర్యాలగూడ (యు) ప్రాజెక్ట్ పరిధిలోని ఆలగడప సెక్టార్ పరిధిలోని అలగడప-3 అంగన్వాడీ కేంద్రంను సిడిపిఓ మమత సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ స్థితిలో ఉన్న పిల్లలను పరిశీలించి బరువు తక్కువ ఉన్న పిల్లల యొక్క బరువులను తూచి వారి యొక్క కచ్చితమైన ఎత్తు, బరువులను గుర్తించడం జరిగింది. అదేవిధంగా తక్కువగా ఉన్న బాబు యొక్క తల్లికి తగిన పౌష్టికాహారం తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని 6 నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మణెమ్మ, హెల్పర్ ప్రద్యుమ్న, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ కవిత, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కలకొండ అంజయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

దేవరకొండ మేజర్ న్యూస్ః దేవరకొండ మండలంలోని ముదిగొండ గ్రామానికి చెందిన ఆర్ఎంపి కలకొండ అంజయ్య గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలుసుకుని నేడు వారి స్వగృహంలో కలకొండ అంజయ్య భౌతిక కాయాన్ని నివాళులర్పించి, బాధిత కుటుంబానికి పరమార్శించి, భరోసా కల్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్. వారితో పాటు మాజీ ఎంపిటిసి జీవన్ రెడ్డి, చెన్నయ్య, మాజీ సర్పంచ్ సత్యం, నార్య నాయక్, కోట్య నాయక్, జగన్, ఎఫ్ఎ మాజీ సర్పంచ్ జగన్, కొర్ర రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యాహక్కు కమీషన్‌లో నైపుణ్యత కలిగిన మేధావులను చేర్చాలి

## డాక్టర్ కంచుకట్ల సుభాష్



మిర్యాలగూడ మేజర్ న్యూస్ః తెలంగాణ ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన విద్యా హక్కుల కమీషన్‌లో అత్యంత ప్రతిభావంతులైన నైపుణ్యత గల మేధావులను కమీషన్‌లో సభ్యులుగా చేర్చాలని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కంచుకట్ల సుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయాలకు అతీతమైన వ్యక్తులను విద్యా హక్కుల కమీషన్ సభ్యులుగా చేర్చినట్లయితే పూర్తిస్థాయిలో న్యాయం చేస్తాని ఆయన అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్న దిశగా విద్యా హక్కుల కమీషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామంగా ఆయన అభివర్ణించారు. ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి ద్వారా గత 14 ఏళ్ల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విద్యా హక్కుల కమీషన్ ఏర్పాటు చేయాలని ఎన్నో వినతులు అందజేసిన గాన ప్రయోజనం శూన్యమని నేడు కాంగ్రెస్ ఏర్పాడ్డక జీవో 27 రిలీజ్ చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సృజనాత్మక విద్యనందించాలని బాలల హక్కుల ప్రజాధ్వని తరుపున లక్ష్మణరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల, అశోక్, కొమ్ము తిరుపతి, ప్రతాప్, అంజలి, శ్రీనివాస్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు







మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎన్ఎస్పి గ్రౌండ్లో ఇండోర్ స్టేడియంలో అండర్ 11 ఇయర్స్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతున్నాయి. రాష్ట్ర నలుమూలల నుంచి అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆడిన ప్రతి విద్యార్థికి షీల్డ్ బహుమతి, సర్టిఫికేట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## ఏఎస్ఐ మల్సూర్

నడిగూడెం మేజర్ న్యూస్ డ్రగ్స్ సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఏఎస్ఐ మల్సూర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని గురుకుల కళాశాల యందు విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ నేరాలపై పోలిస్ కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియెగం చేసుకోవాలి, సైబర్ మెసగాళ్ళ వల్ల మెసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటికి ఆకర్షితులు కావొద్దన్నారు. మెసేజ్ లలో వచ్చేబ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమెదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మెసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయెద్దన్నారు,వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చేప్పారు. మెబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యెద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసై తప్పకుండా పోలిస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు యవత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం నందు గురుకుల కళాశాల ప్రిన్సిపల్ చింతల వాణి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు మూర్తి గారు, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ వీరబాబు, ప్రతాప్ రెడ్డి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య,క్రిష్ణ, చారి, మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కుర్ర కృష్ణకాంత్ నాయక్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా అవార్డు



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణిత విషయ బోధకులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న శుభ సంద ర్భంగా శుభా కాంక్షలు తెలియజేసిన ఉపాధ్యాయ సంఘాలు.

# పట్టణంలో పారిశుద్ధ్యం పనులు ముమ్మరం చేయాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : అకాల వర్షాలతో పట్టణంలో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యలను వెంటనే పరిష్కరించాలని బి ఆర్ ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ అన్నారు. గురువారం పట్టణంలో నెలకొన్న పలు సమస్యల పై ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో డ్రైనేజీలో నెలకొన్న వ్యర్థాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇప్పటికిప్పుడు డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగు తీసి రోడ్డుపైన పడేయడం సరికాదన్నారు. గత వారం రోజులుగా డ్రైనేజీలో బురద రోడ్డు పైన పడటంతో అనేక రోగాలతో ప్రజలు ఆసుపత్రి పాలు అవుతున్నారని నేటి వరకు మున్సిపల్ సిబ్బంది దోమల మందు బ్లీచింగ్ చేయలేదని వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికారులు వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గట్ల కోటీశ్వరరావు, కర్ల సుందర్ బాబు, కాసాని మల్లయ్య, చలిగంటి వెంకట్,గొర్రె రాజేష్, పట్టణ యువజన సంఘాల అధ్యక్షులు దొంగరి శ్రీను పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం

### సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు, వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః హిందూ సంప్రదాయం ప్రకారం ప్రథమ పూజలు అందుకునే వినాయక చవితి మండ పాలు అందంగా ఆహ్లాదకరంగా ఉండడమే కాక మండపాలలో వినాయకుని దర్శనం చేసుకునే వారికి భక్తి భావం తొనిగిసలాడాలి. భక్తిని ప్రేరేపించే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు, వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు పెంటపాటి తెలిపారు. మండపాలు అలంకరణలో సహజత్వం కనిపించాలి, పర్యావరణానికి దోహదపడే విధంగా ఉండాలన్నారు. మట్టితో చేసిన వినాయకులను ప్రోత్సహించాలని, రసాయనాలతో చేసిన విగ్రహాలు అందంగా కనిపించినా పూజల అనంతరం వాటిని చెరువులు నాళాలలో నిమజ్జనం చేయడం వలన నీరంతా కలుషితమై నీటి రంగు మారడమే కాక తాగడానికి పనికి రావన్నారు. పైగా ఆయా చెరువులు నాళాలలో ఉండే చిన్నజీవులు తాగడానికి ఇబ్బంది పడతాయని ఆయన వివరించారు. పూజలు అందుకున్న మట్టి వినాయక విగ్రహాలను మన ఇంట్లోనే గంగాళంలో నిమజ్జనం చేసి ఆనీటిని మొక్కలలో మొక్కల కుండీలలో పోయాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడుకున్నవారం అవుతామని కృష్ణాదిశేషు పేర్కొన్నారు. నిమజ్జనం రోజున భక్తులకు వత్తిడి లేకుండా కార్యక్రమం నిర్వహించుకోవచ్చని, ఇటువంటి విషయాలు పిల్లలకు తెలియజేసి అవగాహన కల్పించాల్సిన బాధ్యత కార్యనిర్వాహకులపై ఉందని సంస్కార భారతి సభ్యులు అయిన పెంటపాటి కృష్ణాదిశేషు వివరించారు.

# జర్నలిస్టు 'రాయప్రోలు' కు ఆత్మీయ సత్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః జర్నలిస్టు రాయప్రోలు వెంకటరమణకు రాగసప్తస్వరమ్‌సంస్థ త్యాగరాయగానసభలో ఆత్మీయంగా సత్కరించింది. ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో ఆయన నాడు పాల్గొన్నారు. నిజామాబాద్‌లో ఆర్టీసీలో ఉద్యోగిగా చేరారు. ఆర్టీసీలో పీఆర్వోగా, ఆర్టీసీ ఆసుపత్రి తార్నాకలోనూ సేవలు అందించారు. రేపల్లెలో చదువుకునే రోజుల్లోనే లిఖిత పత్రికను ఆయన మిత్రుడు ఆదిత్యప్రసాద్‌తో కలిసి నడిపారు. నార్లవెంకటేశ్వరరావు చే మెప్పు పొందారు. ఇందూరు వాణి,జన్మహక్కు, కేకలు, ప్రజాబలం,కృష్ణాపత్రిక,సిటిజన్ ఈవినింద్ ఆంగ్లపత్రిక, ప్రజాశక్తి(1991నుండి నేటివరకు,నవతెలంగాణ కూడా) -పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేసారు. ఆర్టీసీలో ఉద్యోగం చేస్తూనే సాంస్కృతిక విలేకరిగా పేరు తెచ్చుకున్నారు. నృత్యప్రియసంస్థ,శరత్ జ్యోత్స్నాకళాపీఠం, మాదల వీరభద్రరావు ట్రస్టు చే ఉత్తమ పాత్రికేయ పురస్కారాలను అందుకున్నారు. పలు కళాసంస్థలు రాయప్రోలును సత్కరించాయి. త్యాగరాయగానసభ ఆస్థాన విలేకరిగా పేరు తెచ్చుకుంటున్నారు. తన కుమారుడు ఫణిభార్గవ యాదిలో పలువురు ప్రతిభాంతులైన విద్యార్థులను, కళాసేవకులను ఆయన ప్రతిసంవత్సరం సత్కరిస్తున్నారు. రాగసప్తస్వరం త్యాగరాయగానసభలో రాయప్రోలును ఆయన చేస్తున్న సేవలను కీర్తిస్తూ సత్కరించింది. తనకు జరిగిన ఈ సత్కారాల పట్ల రాయప్రోలు హర్ష ం వ్యక్తం చేసారు.

# సాంప్రదాయ వైద్యంలో ఔషధ అభివృద్ధి

### రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు




హైదరాబాద్,మేజర్ న్యూస్ : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్, సిసిఆర్ఏఎస్,మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ గడ్డిఅన్నారం లో "సాంప్రదాయ వైద్యంలో ఔషధ అభివృద్ధి" అనే రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు వేడుక ముగిసింది. గత రెండు రోజులు గా జరుగుతున్న సాంప్రదాయ వైద్యంలో ఔషధ అభివృద్ధి" అనే రెండు రోజుల జాతీయ సదస్సు, న్యూఢిల్లీలోని సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్. శ్రీకాంత్ అధ్యక్షతన డాక్టర్ మధు దీక్షిత్, జే.సి బోస్ నేషనల్ ఫెలో విశిష్ట శాస్త్రవేత్త చైర్ (ఆయుష్ మంత్రిత్వ శాఖ) డాక్టర్ చంద్రకాంత్ కటియార్, ఆర్ డి హెల్త్కేర్ అడ్వైజర్ ఇమామి లిమిటెడ్ ఇతరుల సమక్షంలో బుధవారం ఘనంగా ముగిసింది. ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో 13మంది అతిథి వక్తలు మొత్తం 6 సాంకేతిక సెషన్ల కింద సాంప్రదాయ వైద్యవ్యవస్థ లలో కొత్త మందులను అభివృద్ధి చేయడంలో తాజా పురోగతి భవిష్యత్ దిశలపై దృష్టి సారించి వివిధ పరిశోధనా అంశాలను సమర్పించారు. అదే విధంగా, ఈ సమావేశంలో, వక్తలు నాణ్యమైన పరీక్ష మరియు ఔషధాలలో ఉపయోగించే ముడి పదార్థాల ప్రామాణీకరణ, సాంప్రదాయ తాజా ఔషధాల తయారీ ప్రక్రియ, ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు(ఎస్ఓపి) క్లిష్టమైన నియంత్రణ పాయింట్లు వంటి ముఖ్యమైన అంశాలపై చర్చించారు మాద్యములో పాల్గొన్నారు. ఈ సదస్సు ద్వారా సంస్థతో పాటు, ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్ పరిధిలోని ఇతర సంస్థలకు చెందిన ఔషధ శాస్త్రానికి సంబందించిన నిపుణులు ,వృక్షశాస్త్రానికి సంబందిత నిపుణులు ఆయుర్వేద వైద్యులు,పరిశోధనా అధికారులు పాల్గొన్నారు. సంస్థ జీ. పీ ప్రసాద్ అసిస్టెంట్ డైరెక్టర్-ఇన్-ఛార్జ్ జాతీయ సదస్సు విజయవంతంగా ముగించినందుకు అధికారులు, ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దామని,చెరువులు,సరస్సులు కలుషితం కాకుండా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడతూ ప్లాస్టర్ ఆఫ్ పారీస్,రసాయన విగ్రహాలతో చెరువులు కాకుండా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి చెరువులను సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన,ఆటో ర్యాలీలద్వారా పర్యావరణ సందేశం ప్రదర్శన,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాద్వారా ప్రచార కార్యక్రమాలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిద్వారా చేపట్టడం జరిగిందన్నారు. మట్టి గణపతిద్వారా పర్యావరణపై పాఠశాలలు,కళాశాలల్లో క్విజ్ కార్యక్రమం,చేతి వృత్తుల వారికి మట్టి విగ్రహాల శిక్షణ,ఆటోల వెనుక పోస్టర్ల ప్రదర్శన,బస్ స్టాప్‌లలో హోర్డింగ్స్ ప్రదర్శన,కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. చెరువుల్లో మట్టి మెట్టలను తొలగించడానికి చెరువులో స్వచ్ఛత కాపాడడానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుంబిగించాలని,మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలివ పర్యావరణ ఇంజనీర్ పి. సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### బిఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కాలనీలలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, తద్వారా కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని శాతవాహననగర్ కాలనీలో ప్రారంభమైన సిసి రోడ్డు పనులను ఎఈ నరేందర్‌తో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో లెవల్స్ సరి చేసుకుంటూ నిర్మాణం చేపట్టాలని వేసిన రోడ్డు కొన్నాళ్ల పాటు ప్రజలకు వినియోగంలో ఉండే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నందిరాజు లక్ష్మీనారాయణ, కాలనీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వరుణ్ సాయి, కృష్ణ, పాపారావు పాల్గొన్నారు.

# అఫ్జల్ బాయ్' కుటుంబానికి 'బీఆర్ఎస్' నేతల పరామర్శ



మౌలాలి, మేజర్ న్యూస్: అనారోగ్య కారణంతో గత రెండు రోజుల క్రితం కన్ను మూసిన మౌలాలికి చెందిన సీనియర్ నేత మహ్మద్ అఫ్జల్ ఖాదర్ కుటుం బాన్ని బుధవారం బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత , ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ తో పాటు మౌలాలి, మల్కాజిగిరికి చెందిన నాయకులు, మృతుడి నివాసానికి వచ్చి, వారి కుటుంబ సభ్యులైన జబ్బార్ , ఎంఎ ఖుద్దూస్ లను పరమర్శించారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ... మౌలాలికి చెందిన సీనియర్ నాయకుడు అఫ్జల్ బాయ్ నిబద్ధత కలిగిన నాయకుడు అన్నారు. తామంతా కలిసి పని చేశామని ఆనాటి రోజులను గుర్తు చేసుకున్నారు. అఫ్జల్ బాయ్ ఆకస్మిక మరణం తనను కలచి వేసిందన్నారు. ఆయన తమందరిని వీడి పోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని 'అల్లా' ను ప్రార్థిస్తునని అన్నారు. అఫ్జల్ బాయ్ మరణ వార్త తెలిసినప్పటికీ, ఇటీవల తాను నగరంలో లేకపోవడంతో, ఆయన మృతదేహాన్ని తాను కడసారి దర్శించుకోలేక పోయానని శ్రీధర్ విచారం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబా న్ని పరామర్శించి సంతాపం తెలియజేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, వంశీ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# అయోధ్యనగర్ కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని కూల్చివేసిన నాంపల్లి సర్కిల్-12 టౌన్ ప్లానింగ్ అధికారులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మెహిదీపట్నం బల్దియా సర్కిల్-12 పరిధిలోని మెహిదీపట్నంలోగల అయోధ్యనగర్ కాలనీలో కేవలం మూడు అంతస్థుల భవన నిర్మాణంకోసం టౌన్ ప్లానింగ్ అధికారులనుంచి అనుమతి తీసుకుని, అదనంగా మరో మూడు అంతస్తులు (6అంతస్తులు) భవనాన్ని నిర్మిస్తున్నట్లు స్థానికులనుంచి ఫిర్యాదు రావడంతో,బుధవారం బల్దియా సర్కిల్ -12 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. కృష్ణామూర్తి,సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్‌రావులుకల్సి అదనంగా నిర్మించిన మూడు అంతస్థుల్లో నిర్మాణ పనులను కూల్చి వేశారు. ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ పోలీసులు తగిన బందోబస్తును నిర్వహించారు. అనంతరం టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. కృష్ణమూర్తి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను చేపడితే,సహించేదిలేదని,భవన నిర్మాణదారులు తప్పనిసరిగ్గా టౌన్ ప్లానింగ్ విభాగంనుంచి అనుమతి తీసుకుని అదనపు అంతస్థుల నిర్మాణాన్ని చేపట్టాలని,ఆలా కాకుండ అక్రమంగా అంతస్తులు నిర్మిస్తే, కూల్చివేతలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కూల్చివేత పనిలో చైన్‌మెన్ మోహన్,నర్సింగ్‌లు పాల్గొన్నారు.

# వనస్థలిపురం కాలనీలలో పర్యటించిన డి.సి సేవ ఇస్లావత్, కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆహ్వానం మేరకు జిహెచ్ఎంసి ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సేవ ఇస్లావత్ బుధవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలలో ఉన్న సమస్యలను డిసి స్వయంగా కార్పొరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. కాలనీలకు వచ్చిన డిసిని కాలనీల వాసులు శాలువాలతో సత్కరించారు. వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా భక్తి శ్రద్దలతో పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి కాలనీల వాసులకు సూచించారు. పర్యావరణ మట్టి గణపతులను కాలనీ వాసులకు పంపిణీ చేశారు.

# వైద్యుల సలహాల మేరకు ఆహారం తీసుకోవాలి

## పోషక విలువలపై చెంచులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం

## జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసులు

## మండల వైద్యాదికారిణి డాక్టర్ శైలి





డిండి, మేజర్‌న్యూస్ ; ఆహారం తీసుకునేటప్పుడు ప్రతి ఒక్కరు పోషక విలువలను కనీసం పాటించాలని, ముఖ్యంగా బాలింతలు, గర్బవతులు పిల్లలు వీటిని విదిగా పాటించే విదంగా చర్యలు తీసుకొవాలని జిల్లా ట్రైబల్ వేల్ఫేర్ అదికారి శ్రీనివాసులు, మండల ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ శైలి అన్నారు. వారు బుదవారం మండల పరదిలోని గోనబోయిన పల్లి గ్రామంలో ప్రజలకు, చెంచులకు పోషక విలువలపై ఆహార పదార్ధాల వాడకంపై వారికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా డిండి వాగులో రెండు రోజులు చిక్కుకున్న ఆ గ్రామ చేంచులు వారి ఆరోగ్య పరిస్తితులపై అవగాహన పెంచుతు, అవసరమైన వైద్య సేవలు అందించారు. వారి ఇండ్లవద్దకు వెల్లి కావలసిన, వైద్యం, మందులు అందించారు. ఐసిడియస్, ఆరోగ్యసంస్తల ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్డాతు పోషన్ మాసం సందర్బంగా పిఎమ్ జన్‌దన్ కార్యక్రమంలో భాగంగా , ఆకుకూరలు, మొలకెత్తిన గింజ దాన్యాలు , చిరుదాన్యాలు , తృణదాన్యాలు, ప్పుప్ప దాన్యాలు ఆహారంగా తీసుకొవాలని ఐసిడియస్ సూపర్ వైజర్ కల్లు రేణుక అవగాహన కల్పించారు. ముఖ్యంగా స్త్రీలకు రక్తహీనత రాకుండా నివారించడం కోసం వైద్య పరిఓలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తు వారికి ఐరన్ ట్యాబ్లెట్లు వాడే విదంగా చూడాలని కోరారు.డాక్టర్ శైలి సూచించారు. అంగన్ వాడి కార్యకర్తలు ప్రతి దినం వారికి పోషక విలువలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యకరమంలో ఎమ్‌పిడిఓ డ్యానియల్, వంట స్పేషల్ ఆఫీసర్ సాయిబాబు, ఐటిడిఎ సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది, ఆరోగ్యశాఖా సిబ్బంది, లింగయ్య, పూల్య, లక్ష్మయ్య, ఆశాలు, గ్రామస్తులు చెంచు మహిళులు తదితరులు పాల్గోన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాస కార్యక్రమాలు

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః పోషణ మాసంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం అంగన్వాడీ కేంద్రాలలో రీడ్ ఎతోన్ 2024 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా అంగన్వాడీ టీచర్ ప్రీతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లలకు చదవడం, రాయడం రావాలంటే పుస్తకాలు పిల్లలకు ఇచ్చి వారితో పేయింటింగ్ వేయించడం, చదివించడం, చేయాలన్నారు. పుస్తకాలను జాగ్రత్త పరచుకోవటానికి ప్రతి పిల్లవానికి ప్రొఫైల్ బ్యాగ్ ఉండాలన్నారు. ఈ సెప్టెంబర్ నెల రోజులు షెడ్యూల్ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చింతమల్ల ప్రీతి, వాస అన్నమ్మ, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేయాలి

## దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



డిండి, మేజర్‌న్యూస్ ; దేవరకొండ నియోజకవర్గ పరిదిలోని మండలాల్లో గ్రామాల్లో పెండింగ్‌లో వున్న భూ సమస్యలను శాశ్వితంగా పరిస్కరించేందకు బుదవారం దేవరకొండలో రెవిన్యూశాఖ, పోలీస్ శాఖాదికారులతో దేవరకొండ ఎమ్మేల్యే నేనావత్ బాలునాయక్ సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు, కోర్టు పెండింగ్‌లో ఉన్న భూములు తప్పా మిగతా భూ సమస్యలను త్వరితగతిన పరిస్కరించాలని అదికారులను ఆదేశించారు. దేవరకొండ నియెజకవర్గ పరదిలో వున్న పెండింగ్ వ్వవసాయా, వ్వసాయేతర భూముల సమస్యలు సరిస్కరించాలని వారిని ఆదేశించారు. మండలాల, గ్రామాల వారిగా ప్రజల నుంచి వచ్చిన పిర్యాదులను పరిశీలించి సమగ్ర సర్వే చేపట్టి పరిస్కారం చూపాలను అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్మేన్ ఆలంపల్లి నర్సింహ్మా, డియస్‌పి గిరిబాబు, ఆర్‌డిఓ శ్రీరాములు, అదికారులు తదితరులు పాల్గోన్నారు.

# డెంగ్యూ మలేరియా జ్వరాల బారిన పడకుండా హెల్త్ సెంటర్



హాలియా, మేజర్‌న్యూస్ : వర్షాల కారణంగా నీటినిలువలతో జ్వరాలు మలేరియా డెంగు రావడం ఎక్కువైంది. అందుకు ఫ్లోర్ లీడర్ చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో 12వ వార్డు కౌన్సిలర్ చంద్రారెడ్డి ప్రతి ఇల్లు సర్వే చేసి హాలియా మున్సిపాలిటీ, 12వ వార్డు నందు జంగాల కాలనీ వాసులు ఎక్కువగా డెంగ్యూ, మలేరియా జ్వరాల బారిన పడడంతో వారికి మండల ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ రామకృష్ణ సహకారంతో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.. సిహెచ్‌ఓ తావు నాయక్. హెల్త్ అసిస్టెంట్ సైదులు. జాహిద్ .దయాసాగర్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పని ప్రారంభించిన నరేందర్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ చైర్పర్సన్ గౌరవ సలహాదారు ఎడవెల్లి నరేందర్ రెడ్డి హాలియా మున్సిపాలిటీ స్థానిక 11వ వార్డు లో సిసి రోడ్డు పనిని ప్రారంభించిన హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారులు ఎడవల్లి నరేందర్ రెడ్డి SDF నిధుల నుంచి సుమారు 6 లక్షల పనిని అంగడి మెయిన్ బజార్ నిర్మల స్కూలు రోడ్డులో హాలియా పబ్లిక్ స్కూల్ నుండి గుర్రం నాగార్జున ఇంటి వరకు సిసి రోడ్డు పనిని ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందుర్ వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌరవ సలహాదారులు పిల్లి ఆంజనేయులు, స్థానిక వార్డ్ కౌన్సిలర్, హాలియా మున్సిపల్ బి ఆర్ ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్ రెడ్డి మరియు స్థానిక వార్డు ప్రజలు పాల్గొనడం జరిగినది.

# కళ్యాణలక్ష్మి పేదలకు వరం

## ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై అర్హులైన 37 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న 6 గ్యారెంటీ పథకాలు పేదలకు మరింత సహాయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రావు, గుడిపల్లి తహసిల్దార్, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, కుక్కల గోవర్ధన్, సతీష్ రెడ్డి, సత్యనారాయణ, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 'ప్రెషర్స్ డే'




భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని ప్రైవేట్ కళాశాల శ్రీ సాయి రాఘవేంద్ర జూనియర్ కళాశాల'ప్రెషర్స్ డే'ను స్దానిక వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్దులు ఆటపాటలతో అహుతులను ఆలరించారు. విద్యార్దులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ నిలుగొండ వెంకటరాజు డ్యాన్స్ వేసి, విద్యార్దులను ఉత్సహ పరిచినారు. వెంటరాజు మాటలాడుతు విద్యార్దులకు వివిధ కోర్సులలో నిపుణులైన ఉపాధ్యాయులచే విద్యాభోధన నిర్వహిస్తున్నామని,ఈ కోర్సులతో విద్యార్దులకు మంచి భవిష్యత్ కలదని తెల్పారు.అనంతరం ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ సింగనబోయిన మల్లేశం మాటలాడుతు విద్యార్దులకు మంచి క్రమశిక్షణతో మెలగాలని వివరించారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, అధ్యాపకులు గాజుల వెంకటేశ్, మల్లేష్, గీత, సంతోష్, రవి, శైలజ, పుష్ప,శ్రీహరి, పావని తదితరులు పాల్గోన్నారు.

# శివాలయ అభివృద్ధికి విరాళం అందజేసిన మల్లగారి శ్రీనివాస్



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలకేంద్రంలోని శివాలయంలో అదనపు గది నిర్మాణానికి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ బుధవారం తన వంతు సహాయంగా 1,16,000వేల రూపాయల విరాళం ఆలయ అభివృద్ధి ఇవ్వ నున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయ సేవా సమి తి అధ్యక్షులు శుక్లమ్,కాసుల సత్యనారాయణ,ఉడుక రమేష్,కాసుల వెంకటేష్ గౌడ్, కాసుల మహేష్ గౌడ్,రాగిరి శ్యామ్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు బెండె ప్రవీన్,సామల వేణు, దేవరుప్పల శ్రీధర్,గోరుకంటి మహేష్,తదితరులు పాల్గొన్నారు.